https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 సోమవారం సెప్టెంబర్ 25-2023 https://vijayamdaily.com

## నేడు జిల్లాకు
# తుమ్మల రాకా

- ఉదయం 9గంటలకు శ్రీసిటీలోని క్యాంప్ కార్యాలయంకు
- 12.30గంటలకు శ్రీసిటీ నుంచి జిల్లా కాంగ్రెస్ ఆఫీస్‌కు తుమ్మల
- భారీ ర్యాలీ..కాన్వాయ్ తో ఖమ్మం నగరానికి రానున్న మాజీమంత్రి
- సంజీవరెడ్డి భవనంకు తొలిసారిగా రానున్న తుమ్మల
- సీఎల్పీ నేత భట్టి, మాజీ ఎంపీ పొంగులేటితో కలిసి ప్రెస్ మీట్, నాయకులతో సమావేశం
- భారీగా ఏర్పాట్లు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

6లో..



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రేపు ఖమ్మం జిల్లాకు రానున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి పాలేరు టిక్కెట్ ఆశించిన తుమ్మల నాగేశ్వరరావుకు సీఎం కేసీఆర్ కు మొండి చెయ్యి చూపించడంతో ఆ పార్టీని వదిలిన ఆయన, ఈ నెల 16న హైదరాబాద్ ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో పార్టీలో చేరారు.



## ఖమ్మంలో కల్తీ పాలు
# బాగోతం..!

- 8వ డివిజన్ లోని ఓ ఇంట్లో కల్తీపాలు తయారి
- తయారి కేంద్రాలపై అధికారుల దాడులు
- పరారిలో తయారిదారులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
ఖమ్మం నగరంలో కల్తీపాలు తయారి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుంది.. ఇప్పటికే అనేక దఫాలుగా మీడియా వార్తలను ప్రచురితం చేస్తున్నప్పటికి పట్టించుకుని అధికారులు..

5లో..

# ప్రజలందరు చల్లగా ఉండేలా దీవించండి గణేషా

- కూసుమంచి మండలంలో పర్యటించిన పొంగులేటి
- వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు
- అన్నదానాలకు అర్థిక చేయూతనందించిన మాజీ ఎంపీ

2లో..




## శంకర్ దాదా
# ఆర్ఎంపీలు..

- ఇల్లందులో ఎటువంటి ఆల్బం లేని కొందరు క్లినిక్‌లు ఏర్పాటు
- పరిమితికి మించి వైద్యం నిర్వహిస్తున్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు
- పలుచోట్ల మెడికల్ షాపుల వైద్యం సేవలు
- పట్టించుకుని జిల్లా వైద్యాధికారులు

6లో..

(ఇల్లందు- విజయంన్యూస్):
కొండ నాలుక కు మందు ఇస్తే ఉన్న నాలుక పోయినట్లు ఇల్లందులో కొందరి ఆర్ఎంపి ల వైద్యం అలా ఉంది. ఎటువంటి అనుభవం లేని శంకర్ దాదా ఎంబిబిఎస్ టైపు ఇల్లందులో శంకర్ దాదా ఆర్ఎంపీలు అంటూ విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నారు. పరిమితికి మించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం డెంగ్యూ కలకలం సృష్టిస్తుంది .ఇల్లందు ఏజెన్సీ మొత్తం విలయతాండవ వేస్తుంది. డెంగ్యూకు సరైన వైద్యం అందించే ఆర్ఎంపీలు లేరు. అందరూ అనర్హులే. అయినప్పటికీ వైద్యం తీసుకున్న రోగులు నాలుగైదు రోజుల తర్వాత ఖమ్మంకు అటాచ్మెంట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రోగులకు భారీ ఎత్తున ఖర్చు వస్తుంది. అందులో కమిషన్ పెద్ద ఎత్తున ఆర్ఎంపీలకు వెళుతుంది. ఈ నేపథ్యం పైనే ప్రత్యేక కథనం...
ఇల్లందు మండలం, పట్టణం లో లక్ష మంది జనాభా. ఎంబిబిఎస్, ఎంబిబిఎస్ డిసిహెచ్ ,ఎంబిబిఎస్ డీజీవో, లను వేళ్ళపై లెక్కించవచ్చు. అందరూ కలిపితే ఆరుగురు మాత్రమే ఉన్నారు .పేదల సొమ్మును దండిగా దండుకుంటున్నారు. రోజుల తరబడి వైద్యం అందిస్తూ ప్యాకేజీని ..



# ప్రజలందరు చల్లగా ఉండేలా దీవించండి గణేషా

## కూసుమంచి మండలంలో పర్యటించిన పొంగులేటి
## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు
## అన్నదానాలకు అర్ధిక చేయూతనందించిన మాజీ ఎంపీ



**(కూసుమంచి-విజయంన్యూస్)**

ఏకదంతాయ... వక్రతుండాయ... గౌరీతనయాయ వినాయకుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని... సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని, ఆ విధంగా గణనాథుడు దీవించాలని తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి విఘ్నేశ్వరుడ్ని కోరారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో ఆదివారం పర్యటించారు. మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి, పాలేరు, జీళ్ళచెరువు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు.



విరాళాలను కానుకగా సమర్పించారు. ప్రతి విగ్రహానికి రూ.5వేల అర్ధిక సహాయం అందించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, సర్పంచ్ లు చెన్నా మోహన్, సూర్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, భూపాల్ రెడ్డి, కిరణ్, వీరభద్రం, మైపాల్, వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి, బీష్మాచారి, సత్యనారాయణ, వీర్నన్న, కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, ఇందుర్తి వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, సైదానాయక్, వీర్యా నాయక్, మల్సూర్, చందర్, పుల్లారెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వీరన్న, గంగయ్య, ఐతగాని ప్రభాకర్, రాంగోపాల్, రాఘవ, నాగేశ్వరరావు, వెంకన్న, వార్డు సభ్యుడు రంగయ్య తదితరులు ఉన్నారు.

### ఖమ్మం రూరల్ మండలంలో

ఖమ్మంరూరల్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కె.ఎల్. ఆర్. బృందావనం, రాజీవ్ గృహకల్ప, నడిమితండా, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, ముత్తగూడెం సర్పంచ్ గోనె భుజంగ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్లపూడి భద్రకాళి, ఉత్తేజ్, చీకటి శ్రీను, నగేష్, కె.వి. చారి, భూక్య కళ్యాణ్, ప్రభాస్, శ్రీ కళా రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఖమ్మం నియోజకవర్గంలో

ఖమ్మం : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని సుందరయ్య నగర్, గాంధీనగర్, జహీర్ పుర తండా, శ్రీనివాసనగర్, బోనకల్ రోడ్, శ్రీరామ్ నగర్, బి.కె. బజార్, రిక్కాబజార్, కైకొండాయిగూడెం, పాండురంగాపురం, గాంధీచౌక్ తో పాటు రఘునాథపాలెం మండలంలోని రాంక్యా తండా తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన, ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కార్పొరేటర్ దొడ్డా నగేష్, కొప్పెర ఉపేందర్, షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, దుంపల రవికుమార్, బాణాల లక్ష్మణ్, పాలకుర్తి నాగేశ్వరరావు, చెల్లా రామకృష్ణ రెడ్డి, అర్వపల్లి శివ, రుడావత్ రమాదేవి, కాంపాటి రమేష్, ఉపేందర్, షేక్ కరీం, శీతల హరినాథ్, ఉత్తేజ్, రాము, యువనేత గోపి తదితరులు ఉన్నారు.

# వచ్చే సాధారణ ఎన్నికలకు ఏర్పాట్లు వేగంచేయాలి

## అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 23(విజయంన్యూస్):**

వచ్చే సాధారణ ఎన్నికలకు ఏర్పాట్లు వేగం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి రెవిన్యూ, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత ప్రధానమైనవని అన్నారు. రిటర్నింగ్ అధికారి, ఎసిపిలు వారి వారి నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ ల కేంద్రాలను అన్ని విధాలుగా పరిశీలించి, అనువైన వాటికి ప్రతిపాదనలు లే అవుట్ తో సహా సమర్పించాలన్నారు. జిల్లాలో 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటుచేస్తున్నట్లు, ఆయా కేంద్రాల్లో సిబ్బంది కేటాయింపు షిఫ్ట్ ల వారిగా పూర్తి చేయాలన్నారు. తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, వసతులు, భద్రతపై చర్యలకు కార్యాచరణ చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిశీలన చేసి, ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఎస్.టి. ల ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు ఎన్నికల విధుల్లో దృష్టి పెట్టాలని, ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదం జరగకుండా ఎన్నికలు పూర్తికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో 19 సిసి టివి కెమెరాల ఏర్పాటు ఉండాలని, అవన్నీ పనిచేయు స్థితిలో ఉండాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్, పోలీస్ కమీషనర్ తో కలిసి సిసి టివి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిసి కెమెరా డాటాని ప్రతి నెలకు ఒకసారి ప్లే చేసి చూసుకోవాలన్నారు. మార్గదర్శకాల మేరకు సిసి కెమెరా బ్యాక్ ఆప్ చేపట్టాలని ఆయన తెలిపారు. వచ్చే సమావేశానికి బ్యాక్ ఆప్ డేటాతో రావాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి కె.ఆర్. కె. ప్రసాద్ రావు, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఎసిపిలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఏన్కూరులో భారీ ర్యాలీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 24(విజయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆదివారం ఏన్కూరులో రాజకీయాలకు అతీతంగా నాయకులు,చంద్రబాబు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. కమ్మవారి కల్యాణ మండపం నుండి తహసిల్దార్ కార్యాలయం, సాయిబాబా గుడి వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయభాయి, జిల్లా నాయకులు గుత్త వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, తెదేపా ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆరెం రామయ్య, కమ్మ సంఘం మండల అధ్యక్షుడు తోట రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల, టిడిపి మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, నాయకులు కోపెల రామారావు, వక్కంతుల నాగార్జున, తాళ్లూరి అప్పారావు, జాగర్లమూడి రంజిత్ కుమార్, మాదినేని లెనిన్, సాయి తదితరులు పాల్గొన్నారు.




ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# రైతులను సుభీక్షంగా చూడాలి

## జీళ్ళచెరువు మోకులగుంజ బజారులో అన్నదానంను ప్రారంభించిన పొంగులేటి, పువ్వాళ్ల, రాయల, మద్ది ప్రత్యేక పూజలు చేసి అర్థిక చేయూత





(కూసుమంచి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో, ఖమ్మం జిల్లాలో రైతులందరు సుభీక్షంగా ఉండాలని, పాడి పంటలు మెండుగా పండి రైతుల కంట్లో ఆనందం చూసే విధంగా దీవించాలని వినాయకుడికి మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని మోకుల గుంజ బజారులో వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, పీసీసీ అధికారప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. జీళ్ళచెరువు వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోకులగుంజ బజార్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. మోకులగుంజ బజార్, మందుల బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మోకులగుంజ బజార్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ పొంగులేటి మాట్లాడుతూ భవిష్యత్ ప్రజలదేనని, రాబోయే కాలంలో ప్రజల రాజ్యం రాబోతుందన్నారు. అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెండు విగ్రహాలకు ఒక్కోక్క విగ్రహానికి రూ.5016, రాయల నాగేశ్వరరావు రూ.5016 చొప్పున రెండు విగ్రహాలకు, మద్ది శ్రీనివాస్ రెడ్డి రూ.3016 చొప్పున రెండు విగ్రహాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టెగురవయ్య, మాజీ సీడీసీ చైర్మన్ జూకూరి గోపాల్ రావు, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, పాలకుర్తి నాగేశ్వరరావు, నాయకులు పెండ్ర అంజయ్య, ప్రభాకర్,నాగిరెడ్డి రమేష్ రెడ్డి, రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి, అంబాల వెంకన్న, రాంగోపాల్, గ్రామశాఖ అధ్యక్షుడు కత్తిశ్యామ్, నాగేశ్వరరావు, మద్దెల ఉపేందర్, నాగేశ్వరరావు, రామస్వామి, అనిల్, ప్రభాకర్, రమేష్, వార్డు సభ్యుడు రంగయ్య, తదితరులు హాజరైయ్యారు.



## వరసిద్ధి వినాయక ఆలయంలో పూజలు నిర్వహించిన వైరా ఎస్సై మేడా ప్రసాద్ మాధురి దంపతులు

(వైరా - విజయం న్యూస్ )

గణపతి నవరాత్రులలో భాగంగా ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో వైరా ఎస్సై మేడ ప్రసాద్ మాధురి దంపతులు గణపతి విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ,ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక ఆలయ అర్చకుడు సాంప్రదాయపదంగా వారికి స్వాగతం పలికి పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మేడ ప్రసాద్ మదురి దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, రంగా వాసవి, మాదినేని నాగరాణి ,రేచర్ల పద్మ ,పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ,మాదినేని ప్రసాద్, మాచర్ల శంకర్, నంద్రు నాగరాజు ,డేవిడ్, మదుపల్లి కృష్ణ ,నల్గొండ నాని, పిల్లల మర్రి ప్రదీప్, మూల దుర్గాప్రసాద్, పసుపులేటి సురేష్ ,విలాసాగరం నరేష్ ,అనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి ఏర్పాట్లు

**అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**ఖమ్మం, సెప్టెంబర్ 23(విజయంన్యూస్):**

ఈ నెల 27న చేపట్టే గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిమజ్జనానికి ముందు, నిమజ్జన సమయం, నిమజ్జనం తర్వాత చేపట్టాల్సిన చర్యలపై పటిష్ట ప్రణాళికతో కార్యాచరణ చేయాలన్నారు. ప్రతి పాయింట్ కు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన తెలిపారు. 15 క్రేన్ల ఏర్పాటు చేయాలని, ప్రతి క్రేన్ కి బఫర్ డ్రైవర్ అందుబాటులో ఉంచాలని, సరిపోవు వెలుతురు, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఉండాలని అన్నారు. నిమజ్జనం త్వరగా పూర్తికి రిలీజింగ్ క్లా%శీ%ప్ ల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్సీసి, ఎన్ఎస్-ఎస్ విద్యార్థుల సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఫిషర్ మెన్, స్విమ్మర్ల ను షిఫ్ట్ ల వారిగా విధులు కేటాయించి, వారి వివరాలు సమర్పించాలన్నారు. విగ్రహాలు త్వరగా వచ్చేలా నిర్వహకులతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. శోభాయాత్ర మార్గంలో లూజ్ వైర్లు, కరంట్ తీగల సమస్యలు లేకుండా చూడాలని, అవసరమైన సిబ్బందిని ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని అన్నారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్



కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి కె.ఆర్.కె. ప్రసాద్ రావు, ఆర్డీవో లు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఎసిపిలు, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మోజెస్ కుటుంబానికి చేయూత

**ఏన్కూరు, సెప్టెంబర్ 24(విజయం న్యూస్):**

మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మోజేష్ కుటుంబానికి పలువురు చేయూతనిచ్చారు. ఆ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య రవాణా శాఖ అధికారి బొర్రా తిరపయ్య 6వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ గ్రామానికి చెందిన మదర్ తెరిసా యూత్ సభ్యులు తమ వంతు సహాయంగా 80 కేజీల బియ్యాన్ని అందజేశారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులే విజయానికి నాంధి

## కార్డులను పంపిణీ చేసిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అద్భుత ఆరు పథకాల వల్లనే కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నాంధి కాబోతున్నాయని, ఎవరు ఆపిన కాంగ్రెస్ అధికారంలోకి రావడ ఖాయమని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గణేష్ మండపాల దగ్గర, తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. హైదరాబాద్ విజయభేరి బహిరంగ సభలో, సోనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఛార్జ్ షీట్ కమిటీ సభ్యులు డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 100 రోజులు లోపల, కాంగ్రెస్ గ్యారంటీ కార్డు లోని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,





యువ వికాసం, చేయూత అంశాలను తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తుందని తెలియజేశారు. కెసిఆర్ అధికారంలో వచ్చాక తెలంగాణ పేరు చెప్పి, తెలంగాణ సమాజాన్ని తన కుటుంబానికి దోసి పెట్టారని, ప్రభుత్వ పథకాలన్నీ కేసీఆర్ కుటుంబానికి , బిఆర్ఎస్ నాయకులకు జేబులు నింపే కార్యక్రమాలు అయ్యయని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ కి కేంద్రంలో బిజెపికి, ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్య, ప్రభాకర్, దంతాల శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, పెంఢ్ర ప్రసాద్, సత్యం, రమేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, నగేష్, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కందాళ సేవకు సలామ్

**ఒక్కొక్క వినాయక విగ్రహంకు రూ.10వేలు ఆర్థిక చేయూత**

**పాలేరు నియోజకవర్గంలోని 1200 వినాయక విగ్రహాలకు అందజేత**

**రూ.1.20 లక్షలను ఖర్చు చేస్తున్న ఎమ్మెల్యే కందాళ**

**హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు**





**(కూసుమంచి-విజయంన్యూస్)**

దానకర్ణుడ పేరుకు కేరాఫ్ అడ్రస్ కందాళ ఉపేందర్ రెడ్డి అని చెప్పవచ్చు.. ఇప్పటికే నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా చేయూతనందిస్తూ వస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మరో పథకానికి శ్రీకారం చుట్టారు.. స్వంత డబ్బులతో మరణించిన వారి కుటుంబాలకు రూ.10వేల చొప్పున అందజేస్తున్న కందాళ ఉపేందర్ రెడ్డి, ప్రస్తుతం పాలేరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి కానుకను ప్రకటించారు. వినాయక చవితి వేడుకలు జరుపుకుంటున్న గణేష్ భక్తులకు కందాళ ఉపేందర్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు.. ఒక్కోక్క విగ్రహానికి రూ.10వేల చొప్పున అర్థిక చేయూతనందిస్తున్నట్లు ప్రకటించడంతో పాటు ఆయన ఇప్పటికే వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి రూ.10వేలను కమిటీ బాధ్యులకు అందజేస్తున్నారు. వర్గాలకు, పార్టీలకు అతీతంగా ఆయన, వారి సతిమణి, కుమార్తేలు ఇద్దరు వేరువేరుగా ప్రతి గ్రామాల్లో పర్యటించి ఆయా మండపాల వద్దకు స్వయంగా వెళ్లి పూజలు చేసి రూ.10వేలను అందజేస్తున్నారు.

## 1200 విగ్రహాలకు చేయూత

పాలేరు నియోజకవర్గంలోని 125 గ్రామ పంచాయతీలు, 175 గ్రామాల్లో, తండాలో భక్తులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు మొత్తం 1200 ఉన్నట్లుగా పోలీసులు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రిపోర్ట్ ఇచ్చారు. మొదటిగా విగ్రహానికి రూ.5వేల ఇద్దామని భావించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, నేటి ఖర్చులు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చేయూతనందించాలని భావించి ఒక్కోక్క విగ్రహానికి రూ.10వేల చొప్పున అర్థిక చేయూతనందిస్తున్నారు. దీంతో రూ.1.20కోట్ల భారం పడనుంది. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి స్వంత డబ్బులతో ప్రజలకు చేయూతనందిస్తున్నారు. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నిర్ణయం హర్షించదగ్గ విషయమని, డబ్బులు ఉన్న చేయూతనందించలేని వారు చాలా మందిని చూశామని, కానీ అడగకుండానే అర్థిక చేయూతనందిస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామని భక్తులు ప్రకటిస్తున్నారు. వినాయక మండపాల వద్దకు వస్తున్న ఎమ్మెల్యే



కందాళ ఉపేందర్ రెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు భక్తులు, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

# మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంలో చర్యలు తీసుకోవాలి

## సరఫరా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం, సెప్టెంబర్ 23(విజయంన్యూస్):**




మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, సరఫరా నియంత్రించేందుకు జిల్లా స్థాయి నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల సరఫరా మూలాలకు సంబంధించిన అన్ని అనుసంధానాలను గుర్తించి కట్టడి చేయడం వల్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలవుతుందని అన్నారు. ఇందుకు అధికారుల సమిష్టి కృషి, స్థానిక ప్రజల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా మాదక ద్రవ్యాల రవాణాపై స్పష్టమైన సమాచారం అందుతుందన్నారు. దీని ఆధారంగా సమస్య పరిష్కారానికి ప్రణాళిక రూపొందించడానికి వీలవుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం పెరిగితే ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారుతోందన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యాలయాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు పడిన వారిని రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొని రావాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, సరదా కోసం సిగరెట్‌తో మొదలవుతున్న యువత వ్యసనాలు, మద్యం, ఆ తరువాత మాదక ద్రవ్యాల వరకు వెళ్తుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేయకుంటే భవిష్యత్తులో సమాజంపై తీవ్ర దుష్ప్రబావం చూపుతుందని అన్నారు. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా, చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి వ్యాపారాన్ని చాపకింద నీరులా విస్తరింపజేయ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసల్కె వారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతున్నారని, తరచూ ఉద్రేకానికి లోనవుతూ, నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. జిల్లాలో కల్టీవేషన్ ప్రాంతాలు లేవని ఆయన అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 కేసులు, 38 మంది వ్యక్తులపై నమోదు చేసి, రూ. 62 లక్షల విలువైన 531 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. గట్టి నిఘాపెట్టి పూర్తిగా నియంత్రిస్తామని సిపి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి కే.ఆర్.కె. ప్రసాద్ రావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్డీవోలు, ఏ.సి.పిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా మదన్ లాల్ పర్యటన

**ఏన్కూరు, సెప్టెంబర్ 24(విజయం న్యూస్):**

మండల పరిధిలోని ఏన్కూరు, తిమ్మారావుపేట, రాయమాదారం, ఎర్రబోడు తండా,సూర్య తండ ,మరసకుంట గ్రామాలలో 30 కుటుంబాలకు పైగా వైరా మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్లాల్ కలుసుకొని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆ గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు ఆర్థిక చేయూతన అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, రైతుబంధు మాజీ కన్వీనర్ ఎంత్రాతి మోహన్ రావు, సర్పంచులు భూక్య శివ భూక్య బాలాజీ గూగుల్ ప్రసాద్, శ్రీను మరియు మండల నాయకులు పొన్నం హరికృష్ణ ముదిగొండ నాగేశ్వరరావు నామ వెంకయ్య పూర్ణ కంటి నాగరాజు మామిళ్ళ నరసింహారావు అజ్మీర్ రైలు నరసింహారావు వంశీ శంకర్ వేణు పద్మ నజీర్, కొనకంచి వెంకటేశ్వరరావు, (కొండ) భోగిన బోయిన వెంకటేశ్వర్లు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు విసనపల్లి కృష్ణ కోళ్ల గోపి రామ్మూర్తి మేడ వెంకటేశ్వర్లు ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ కృష్ణ మాజీ సర్పంచులు నాగేశ్వరరావు వి లక్ష్మణ్ ,ఆలియా ముని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వినాయక నిమజ్జనం

**ఖమ్మం, 24 సెప్టెంబర్(విజయంన్యూస్)**

ఖమ్మం నగరంలో ఆదివారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రారంభమైంది.. ఐదవ రోజు పూర్తి చేసుకున్న వినాయక విగ్రహాలను భక్తులు ఖమ్మం మున్నేరు లో నిమజ్జనం చేశారు. 12వ డివిజన్ లో శ్రీ నగర్ కాలనీ రోడ్డు నంబర్ వన్ లో సముద్రాల రెసిడెన్స్ నందు తాళ్లూరి హరీష్ బాబు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారిని ఆదివారం నాడు ఘనంగా నిమజ్జనం చేశారు కుటుంబ సభ్యులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కోలాటాలు, వాయిద్యాలతో డ్యాన్స్ లు చేస్తూ ఊరేగింపు గా వెళ్లి మున్నేరు లో నిమజ్జనం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

## వైరా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి



(వైరా-విజయం న్యూస్)

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో మదన్ లాల్ ఆదివారం పర్యటించారు. చర్చిలో జరుగుతున్న ప్రార్థనా కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ మదర్ సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి సన్మానించారు.ఆకుల రాజు ఏర్పాటు చేసిన ఈ ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నా మదన్ లాల్ మేరీమాత విగ్రహాలకు పూల మలేసి పూజించారు .అనంతరం గ్రామ సర్పంచ్ సాధం రామారావు ఇంటి వద్ద జరిగిన తేనేటి కార్యక్రమంలో బానోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధాం రామారావు కుటుంబ సభ్యులతో మదన్ లాల్ కు స్వాగతం పలికారు. అనంతరం సాదం రామారావు ఇంట్లో మదన్ లాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కలిసికట్టుగా ఉండి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోవాలని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి అని అన్నారు.,.ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ సాధం రామారావు, ఆకుల రాజు ,మెండెం కృష్ణంరాజు ,కొత్తా వెంకటేశ్వరావు, మాదినేని దుర్గాప్రసాద్ ,డాక్టర్ పెరుమల్ల కృష్ణామూర్తి ,వైరా సొసైటీ డైరెక్టర్ దొంతేబొయన వెంకటేశ్వర్లు, కిలారి శ్రీనివాసరావు, వనమా చిన్ని ,మేదరమెట్ల రాము, దొంతబోయిన వెంకట్ నారాయణ ,కోసూరు రామకృష్ణ ,వేల్పుల నారాయణ, సింగవరపు నరేష్ రెబ్బవరం గ్రామ శాఖ అధ్యక్షుడు కామ సురేష్ ,సరిపూడి కోటేశ్వరావు, యంట్రాతి గోపాలరావు, ఏలూరు నరసింహారావు పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వైరా మునిసిపాలిటీలో పర్యటించిన మదన్ లాల్

## మసీదు అభివృద్ధి పనులకు లక్ష రూపాయలు ఇచ్చిన మదన్ లాల్ చెరుకూరి చలపతిని పరామర్శించిన మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)

వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఆదివారం వైరా మున్సిపాలిటీలో పర్యటించారు.వైరా మసీదు లో జరుగుతున్న అభివృద్ధి పనులు గాను లక్ష రూపాయలను మసీదు కమిటీ వారికి ఇస్తానని చెప్పిన మదన్ లాల్ 50 వేల రూపాయలను మసీదు కమిటీ అధ్యక్షుడు కి అందించారు. మరో 50 వేల రూపాయలు రెండు రోజుల్లో వారికి ఇస్తానని తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన తెలుగుదేశం మండల అధ్యక్షుడు చెరుకూరు చలపతిరావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బీఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్ డాక్టర్ దారేల్లి కొటయ్య ,మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ పెరుమాల కృష్ణమూర్తి, దొంతేబోయిన వెంకటేశ్వర్లు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,యంద్రతి గోపాలరావు, మూల దుర్గా, సరిపూడి కోటేశ్వరరావు, రుబ్బవరం సర్పంచ్ సాధం రామారావు, కోదండరామలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు , ఏలూరు నరసింహారావు, వల్లేపు రాము, కౌసర్, అదురి ప్రేమ్ కుమార్,మణిదీప్ ,సింగవరపు నరేష్, వేల్పుల నారాయణ, కొసురి రమ క్రిష్ణా ,చట్ల దనయ్య, ముస్లిం మత పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# చల్లగ చూడు గణపయ్య బానోత్ మదన్ లాల్

## అన్నదానం ప్రారంభించిన మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8, 12 ,14 వార్డులలో ఆదివారం వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు పర్యటించారు ఈ సందర్భంగా 12 వ వార్డు వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అక్కడ జరిగిన కుంకుమ పూజా కార్యక్రమంలో మదన్ లాల్ పాల్గొన్నారు అనంతరం వాసవి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు 14వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మదన్లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైరా మండల బీఆర్ యస్ అధ్యక్షుడు బాణల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి , సీతారాములు దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, ,వర్తక సంఘం అధ్యక్షులు 12 వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ,14వ కౌన్సిలర్ డాక్టర్ దారేల్లీ కోటయ్య ,కొత్తా వెంకటేశ్వరరావు ,మాదినేని దుర్గాప్రసాద్ ,డాక్టర్ పెరుమళ్ల కృష్ణమూర్తి ,వైరా సొసైటీ డైరెక్టర్ దోంతేబోయన వెంకటేశ్వర్లు, రెబ్బవరం సర్పంచ్ సాధం రామారావు, మనమా చిన్ని ,మరికంటి శివ ,ఏదునూరి శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, వదినేపల్లి చక్రవర్తి,మిట్టపల్లి నాగేశ్వరరావు ,సరిపుడి కోటేశ్వరరావు ,యంట్రాతి



గోపాలరావు వల్లేపు రాము ,నల్లబోలు వెంకటరెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ,మూల దుర్గాప్రసాద్, మిట్టపల్లి సత్యంబాబు, కీలారి శ్రీనివాస్ రావు,కొణతాలపల్లి సుబ్బారావు ,మిట్టపల్లి కిరణ్ ,సింగవరపు నరేష్, వేల్పుల నారాయణ, పిల్లలమర్రి ప్రదీప్, అనుములు సైదులు, కోసూరి రామకృష్ణ మోదుగు నాగరాజు, పమ్మి రామకృష్ణారావు మీరా,కర్లకంటి శ్రీనివాసరావు యనమద్ది ప్రమోదు, బండారు ఉపేందర్ ,అన్నమోలు వెంకటేశ్వర్లు,చాట్ల దనయ్య ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో కల్తీ పాలు బాగోతం

(మొదటిపేజీ తరువాయి..)

కల్తీపాల వాహనం ప్రమాదానికి గురి కావడంతో మూడవ కన్ను తెరిచి కల్తీ కేంద్రాలపై దాడులకు దిగారు.. ఇన్నాళ్లు దర్జాగా కల్తీపాలను తయారు చేసిన వ్యాపారులు ఆ సంఘటనతో పరారైయ్యారు.. అధికారులు వస్తున్నారనే సమాచారంతో అక్కడ నుంచి పరారు కావాడం పలు అనుమానాలకు తావీస్తోంది.. పూర్తి వివరాల్లలోకి వెళ్తే ఖమ్మంలో కల్తీపాలు తయారి బాగోతం బట్టబయలైంది.. ప్రజలకు హానికరమైన పాలను తయారు చేస్తున్న కొందరి గుర్తు తెలియని వ్యక్తులు ఖమ్మం నగర శివారు గోపాలపురం 8వ డివిజన్ లో ఓ ఇంటిని కేంద్రంగా చేసుకుని కల్తీ పాలను తయారు చేస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీల పేరుతో కవర్లను తయారు చేసి కల్తీ పాలను తయారు చేసి మార్కెట్ లోకి పంపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు శనివారం అకస్మికంగా దాడులు చేశారు. పాల తయారి కేంద్రాన్ని గుర్తించిన అధికారులు, తయారి దారులను పట్టుకోలేకపోయారు. అప్పటికే పరారైనట్లు జిల్లా అధికారి మీడియాకు తెలిపారు. తయారి చేస్తున్న ఇంటిని సీజ్ చేస్తున్నామని తెలిపారు. తయారి దారులను గుర్తించి కచ్చితంగా పట్టుకుంటామని, చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.. అయితే కచ్చితంగా అధికారులు వస్తున్నారనే సమాచారం ఎవరిచ్చారనే విషయంపై సర్వత్ర విమ్మర్శలు వినిపిస్తున్నాయి..

## అసలు మోసం ఎలా బయటపడిందంటే..?

ఖమ్మం నగరంలోని గోపాలపురం వద్ద హనుమాన్ పాల డైరీ లో బాయిలర్ బ్లాస్ట్ అయ్యింది. అర కిలోమీటర్ వరకు బాయిలర్ ఎగిసిపడ్డాయి.. ఒక మహిళలకు తీవ్రగాయాలు కాగా వారిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చాలా దూరం పాటు బాయిలర్ లు ఎగిసి పడ్డాయి.. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.. అయితే పాల తయారి కేంద్రంలో ఎలాంటి సెఫ్టీ మెరజ్మెంట్ పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతే కాదు.. ఆ పాల తయారి కేంద్రానికి అనుమతులు లేవని తెలుస్తోంది.. అధికారులు మాత్రం విచారణ చేస్తున్నారు. అయితే అదే ఏరియాలో 8వడివిజన్ లో ఇల్లు అద్దెకు తీసుకుని కల్తీ పాల తయారీ చేస్తున్న నిర్వాహకులు, భారీగా కల్తీ పాలను తయారు చేస్తున్నారు. పాలకేంద్రంలో భారీ మొత్తంలో ఫ్రీడమ్ ఆయిల్ క్యాన్లు, పాలపొడి మిశ్రమం ఉంది. తయారు చేసిన పాలను డెయిరీ కేంద్రాలకు తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ కల్తీ పాల వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, కల్తీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శంకర్ దాదా ఆర్ఎంపీలు...

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుకుంటున్నారు. లేదా గంప గుత్తాగా ఇంత మొత్తం ఇవ్వాలని చెబుతూ పేద ప్రజల రక్తాన్ని పిండుకుంటున్నారు. కనీసం అవగాహన లేని ఆర్ఎంపీలు కొక్కల్లాలు . అలా అని తీసి పారేస్తే సరైంది కాదు. అందులో అనుభవ ఉన్న ఆర్ఎంపీలు చాలామంది ఉన్నారు. ఈ రెండు, మూడు సంవత్సరాల కాలంలో అనేక మంది ఆర్ఎంపీలు ఏర్పాటు చేసుకున్నారు .ఎటువంటి వైద్య నైపుణ్యత లేని వ్యక్తులంతా సీజన్ గా వచ్చే వ్యాధులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇకపోతే తెలియని ఆర్ఎంపి తెలిసిన ఆర్ఎంపి లకు ఫోన్ చేసి పలు రకాల వ్యాధులతో ఉన్న మహిళ గురించి వివరించి వాటికి సంబంధించిన టాబ్లెట్లు ఫోన్లో విని వాటిని మెడికల్ షాప్ కు రాస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఇల్లందులో చాలా పురావృతం అయ్యాయి. ల్యాబ్ మీద అసలు పరిజ్ఞానమే లేదు. బై కెమిస్ట్రీ ,సి బి పి, వై డాల్ ప్లేట్లెట్స్ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన లేదు. ల్యాబ్ లో టెస్టులు చేయించుకుని రిపోర్టులు పట్టుకొచ్చిన సదరు ఆర్ఎంపీలకు అవగాహన లేదు. ల్యాబ్ ఇన్చార్జిలకు ఫోన్ చేసి ఏమైందని తెలుసుకోవడమే తప్ప రిపోర్టులపై నైపుణ్యతను సంపాదించుకోలేదు. ఇలాంటి సంఘటనలు రోజు జరుగుతున్న పట్టించుకోవట్లేదు. రోజుకొకరు సీజనల్ వ్యాధులతో మృత్యువాత పడుతున్న స్పందన లేదు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే రోజుల తరబడి వైద్యం చేయించాల్సి వస్తుంది అదే ఆర్ఎంపీల దగ్గరకు వెళితే త్వరగా న్యాయం అవుతుందని భావించి వెళ్తున్నారు కానీ అందుకు విరుద్ధంగా ఇలాంటి సంఘటనలు పురావృతం అవుతున్నాయి.

### ఖమ్మం వైద్యులతో కుమ్మక్కు:

మూడు నాలుగు రోజులు వైద్యం ఇచ్చిన తర్వాత రోగికి తగ్గలేదంటే ఖమ్మం దగ్గర ఉండి తీసుకువెళ్లి కుమ్మక్కైన డాక్టర్లకు అప్పగించి వస్తున్నారు. అందులో భారీ కమిషన్ ఆర్ఎంపీలు పొందుతున్నారు .రోజు ఇల్లందు మండల పట్టణం నుంచి వందల సంఖ్యలో రోగులను తరలిస్తున్నారు .డెంగ్యూ పట్ల అవగాహన లేక ఇవ్వాల్సిన మందులు ఇవ్వలేక ఖమ్మం బాట పడుతున్నారు. ముందస్తుగా లక్షణాలు కనిపించిన సరైన వైద్యం తెలియక రోగులను తరలిస్తున్నారు.

### పలుచోట్ల వైద్యం చేస్తున్న మెడికల్ షాపుల నిర్వాహకులు

వింత విషయం ఏమిటంటే పలుచోట్ల మెడికల్ షాపుల నిర్వాహకులే వైద్యం అందిస్తున్నారు. ఎటువంటి బోర్డులు లేకుండా మెడికల్ షాప్ లోనే వైద్యం చేస్తున్నారు. సెలైన్ బాటిల్ పెట్టాలన్న క్యాన్ల పెట్టాలన్న మెడికల్ షాపుల నిర్వాహకులు పెడుతున్నారు. అవసరమైతే ఇంటి దగ్గరికి వెళ్లి హోం ట్రీట్మెంట్ ఇస్తున్నారు. ఈ మెడికల్ షాపుల నిర్వాహకుల పట్ల కఠినమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఆర్ఎంపి ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఉన్నచోట వైద్యం చే యించుకోవచ్చు ఎటువంటి బోర్డులు లేకుండా మెడికల్ షాపులు నడుపుతున్న వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవడం ప్రమాదకరం. ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారులు సదస్సు సమావేశాల ద్వారా రోగులకు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. వాస్తవం ఏమిటంటే బీఫార్మసీ చేసిన వాళ్లే మెడికల్ షాపులకు అర్హులు. ఒకరి పేరు మీద తీసుకువచ్చి మెడికల్ షాపులు నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

# నేడు జిల్లాకు తుమ్మల రాకా

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం తొలిసారిగా ఈనెల 25న సోమవారం ఖమ్మం జిల్లాకు తుమ్మల నాగేశ్వరరావు వస్తున్నారు. దీంతో తుమ్మల వర్గీయులు, అనుచరులు, కార్యకర్తలు జిల్లా సరిహద్దు నుంచి భారీ ర్యాలీగా స్వాగతం పలకాలని అనుకున్నారు. కానీ తుమ్మల నాగేశ్వరరావు నేరగా ఖమ్మం రూరల్ మండలంలోని బారుగూడెం గ్రామంలో ఉన్న శ్రీసిటి లోని తన క్యాంఫ్ కార్యాలయంకు నేరుగా రానున్నట్లు ఆయన తనయుడు తుమ్మల యుగేందర్ తెలిపారు. ఉదయం 9గంటలకు శ్రీసిటి చేరుకుని పాలేరు నియోజకవర్గ నాయకులు, అభిమానులు, అనుచరులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. ఆ తరువాత 12.30గంటలకు శ్రీసిటి నుంచి భారీ మోటర్ సైకిల్, కార్ల ర్యాలీతో ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవనంలోకి తొలిసారిగా అడుగుపెట్టనున్నారు. 40ఏళ్ల రాజకీయ జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేసిన తుమ్మల నాగేశ్వరరావు తొలిసారిగా ఆయన కాంగ్రెస్ కార్యాలయంలోకి అడుగుపెట్టే పరిస్థితి వచ్చింది. అనంతరం అక్కడ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా



కమిటీ తుమ్మల నాగేశ్వరరావును ప్రత్యేకంగా జిల్లా పార్టీ కార్యాలయంలోకి కండువ వేసి ఆహ్వానించనున్నారు.

### సీఎల్పీ నేత భట్టి, పొంగులేటితో బేటి..

జిల్లా కాంగ్రెస్ పార్టీ సంజీవ్ రెడ్డి భవనంలోకి అడుగుపెట్టే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆ తరువాత సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో బేటికానున్నారు. ముగ్గురు ప్రత్యేక సమావేశం అయిన అనంతరం పార్టీ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో విలేకర్ల సమావేశం నిర్వహించనున్నారు. పార్టీలో ఎందుకు చేరాల్సి వచ్చింది.. రాబోయే రోజుల్లో పార్టీ కోసం ఏ విధంగా పనిచేయనున్నారు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ పరిస్థితులపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించనున్నారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు అనుచరులను పార్టీలో చేర్చే అవకాశం ఉంది. లేదంటే జాతీయ నాయకుడితో ఖమ్మంలో బహిరంగ సభను ఏర్పాటు చేసి తన



అనుచరులను పార్టీలో చేర్చే అంశంపై చర్చింనున్నట్లు సమాచారం.

### భారీగా ఏర్పాట్లు

40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరి తొలిసారిగా ఖమ్మం జిల్లా వస్తున్న తరుణంలో ఆయన అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. సుమారు 10వేల వాహనాలను, 1000 కార్లతో భారీ ర్యాలీ చేయాలని అనుచరులు భావిస్తున్నారు. అందుకే పాలేరు నియోజకవర్గంతో పాటు ఖమ్మం నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులందరికి సమాచారం అందిస్తున్నారు. శ్రీసిటి నుంచి ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను కూడా ముస్తాబు చేస్తున్నట్లు తెలుస్తోంది. తుమ్మల



నాగేశ్వరరావుతో కూడిన ఫ్లెక్సిలను భారీగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది.



# ప్రజలు సుఖ శాంతులతో సంతోషంగా ఉండాలి

## నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



ప్రజలంతా సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆకాంక్షించారు. ఆదివారం గణపతి ఉత్సవాలను పురస్కరించుకుని పలు డివిజన్లో గణపతి పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 29వ డివిజన్లో విద్యాసాగర్ ఆధ్వర్యంలో మహమ్మద్ జావిద్ ను శాలువాతో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలోని పలు డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జిలు పాల్గొన్నారు. పాల్గొన్నవారు రావులపాటి పద్మజా శ్రీనివాస్ రావులపాటి నిఖిల్ అనిల్ నాగరాజు శంకర్ నాయక్ ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు సాధు శంకర్ శ్రీశైలం యాదవ్ విద్యాసాగర్ ఏలూరి రవికుమార్ మహమ్మద్ వసీం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.